Regd. No H 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 7-12-73

కౌసా +

తలనొప్పి వెంటనే నివారణయగును. కళ్ళ్లకు ఆయాసము వెంటనే నివారణయగును. కళ్ళ్లఫ్లిగా తెగి పోయి హాయిగా నుండును. 'ఐసినోఫీలియా' కు దామామందిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలము కలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి లీ రు 4-25

ఏ. యస్. ఫార్మా

రాయాజీవీధి - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 47

"శోధన్"

ఫుడ్ ప్రైమర్

క్రొత్తకొయ్యను కవచంలాంటి మెరుగుపూత పూయుటకు ప్రత్యేకముగా తయారుచేయబడిన ఫిల్లర్. చెదపురుగుల నుండి కొయ్యను కాపాడును.

తయారుచేయువారు

శోధనా పెయింట్సు

శోధన్ నగర్ :: నెల్లూరు-3.

ఫోను : 506

# పెద్ద తలలన్నిటికీ మంత్రిపదవులు?

తపానిష్టలో వున్న విశ్వామిత్రుడు మేనకను చూచేసరికి గోచీ సవరించుకుంటూ లేచివచ్చాడట. కాంగ్రెసు పార్టీ నాయకత్వం, ముఖ్యమంత్రిత్వం అనేసరికి రాష్ట్రపతిపాలన పరిరక్షణ అనేతపస్సును భంగపరచుకొని అలాగే బడా బడా కాంగ్రెసు నాయకులంతా వచ్చారు. డిసెంబరు ఒకటోతేదీన జరిగిన పార్టీసమావేశానికి ముందు జరిగిన తతంగమంతా వర్ణించడానికి ఇది సూత్ర ప్రాయం.

**మా హైదరాబాదు విలేఖరి**

కేంద్రనాయకులు రాజధానికి ప్రత్యేకంగా ఇండియన్ ఎయిర్ ఫోర్సు విమానంలో శుక్రవారం రాత్రి బాగా ఆలస్యంగా చేరారు. జోరుగా వీస్తున్న చలిగాలులకు, దట్టంగా పడుతున్న మంచుకు కూడా లెక్క చేయకుండా ఎందరో కాంగ్రెసు శాసనసభ్యులు విమానాశ్రయంలో వారికి స్వాగతం పలికారు. కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు శంకర్‌దయాల్ శర్మ, కేంద్రమంత్రి ఉమాశంకర్ దీక్షిత్, శ్రీమతి మరకతం చంద్రశేఖర్, కేంద్రరక్షణ ఉపమంత్రి శ్రీ శుక్లా కలిసి వచ్చారు.

కేంద్రమంత్రిగా శ్రీదీక్షిత్ రాజభవనం అతిథిగా అక్కడ చేరిన వెంటనే నాయకులతో సంప్రదించారు. బ్రహ్మానందరెడ్డి మర్నాడు ఉదయం విమానంలో వచ్చారు. వచ్చేముందు ప్రధానితో మాట్లాడివచ్చారట కూడా. ఆయన వచ్చాకనే శనివారం ఉదయం ప్రారంభమైంది నాటకం.

ఢిల్లీనుండి వస్తున్న వార్తలన్నీ వెంగళరావుకు అనుకూలంగా వేవచ్చాయి. మధ్య అనుకున్న రామచంద్రారెడ్డి, చొక్కారావు మొదలయినవారి పేర్లు పార్టీ సమావేశం సమీపిస్తున్నకొద్దీ వినిపించలేదు. బ్రహ్మానందరెడ్డి, పి. వి. కలిసి ఒక పేరును సూచించలేక పోయారు. ఎందుకంటేవాళ్ళిద్దర్నీ వారిఅనుచరవర్గం చేరువ కానివ్వలేదు. కేంద్రనాయకులుకూడా ఆ పరిస్థితి గ్రహించారు.

మరి వెంగళ్రావు అధిష్టానవర్గం తీర్పుకు కట్టుబడివుంటానని మొదటినుండి చెప్తూనేవచ్చారు. పి. వి. మొదటి మంత్రివర్గంలో స్థానంలేనప్పుడూ ఆయన నోరు మెదపలేదు.

శనివారం నాడు పార్టీ మీటింగుకు 214 మంది కాంగ్రెసు శాసనసభ్యులు, 65 మంది కాంగ్రెసు శాసన మండలి సభ్యులు రాజధానికి చేరుకున్నారు. ఏయేవేషాలలో, ఏయేదావాలలో తెలియకుండా చేరుకున్నారు. ఇక్కడకు చేరేవరకు అంద

—కొరవ 5 వ పేజీలో

# వెంగళరావే!



నాయకుడు శ్రీ వెంగళరావే అని ఢిల్లీలో ఈరోజు (7 వ తేది) ఖాయమైంది. ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయానికి కేంద్ర-పార్లమెంటరీబోర్డు లాంఛనప్రాయంగా ఆమోదముద్ర వేయటంకూడా జరిగిపోయింది. 10 తేది ప్రాంతంలో మంత్రివర్గ నిర్మాణం జరగవచ్చు. మంత్రుల లిస్టు ఢిల్లీలోనే తయారవుతున్నదట.

నిజానికి ఈ పరిస్థితుల్లో ఇది సముచిత నిర్ణయం, సమర్థనీయమైన అభినందనీయమైన నిర్ణయం.



1వ తేది హైదరాబాదులో కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తున్న కాంగ్రెసు అధ్యక్షుడు ఎస్. డి. శర్మ. దీక్షిత్, పి. వి. వగైరాలున్నారు.

## శ్రీ రామకృష్ణ యాత్రా స్పెషల్ సర్వీస్

దేశ విదేశ యాత్రలకు అత్యుత్తమ ఏకైక సంస్థ

త్వరపడుడు! మీమీ సీట్లను రిజర్వు చేసికొనుడు!! ఆనందించుడు!!!

మీరు లంకాపురిని చూడగోరుచున్నారా?

మా 1973 డిశంబరు 29 వ తేదీన పోనున్న రెండవ, 1974 ఫిబ్రవరిలో పోనున్న మూడవ,

## సంపూర్ణ సిలోన్ యాత్ర

లో మీమీ సీట్లను రిజర్వు చేసుకొనుడు. మంచి వసతులతో, నెల్లూరు భోజనముతో

సల చరిత్రల వివరణలతో, సైట్‌సీయింగ్ చార్జీలు, రానుపోను చార్జీలతోటి

**15 రోజుల యాత్ర టిక్కెట్టు 1 కి రూ. 450 మాత్రమే.**

విదేశములలో విహరించ గోరుచున్నారా?

త్వరలో బయలుదేరనున్న మా జపాన్, హాంగ్‌కాంగ్, మలేషియా, థాయిలాండ్, ఫిలిప్పైన్స్ వగైరా యాత్రలో పాల్గొనుటకు మీమీ సీట్లను రిజర్వు చేసికొనుడు. పాస్‌పోర్టులు, వీసాలు, రిజర్వుబ్యాంకు పర్మిట్లు వగైరా అన్ని ఏర్పాట్లు మేమే చేయుదుము.

వివరములకు:- కె. జి. కృష్ణమూర్తి, ఆర్గనైజర్ శ్రీరామకృష్ణ యాత్రా స్పెషల్ సర్వీస్

7/21 గోపురంవీధి, రంగనాయకులపేట నెల్లూరు 1. ఫోన్. 922

విచ్చేయండి

త్వరలో ప్రారంభం

బికె - గ్వాలియర్

కేలికో

కౌంటర్ షో రూమ్

దయచేసి అందరూ వచ్చి మా ప్రయత్నమును ప్రోత్స హించవలసిందిగా ప్రార్థన.

కామధేను సిల్క్ హౌస్

చిన్నబజారు - నెల్లూరు.

ఫోన్: షో రూమ్ 346. Res. 846.

మేనేజింగ్ పార్టనర్:

రాయసరపు పాండురంగగుప్త.


## చిత్ర సమీక్ష

(6 వ పేజీ తరువాయి)

గంగ-మంగ పాత్ర లను వాణిశ్రీ పోషించింది. నమ్రతతో కూడుకున్న గంగ పాత్రను, చలాకీతనంతో కూడుకున్న మంగ పాత్రను వాణిశ్రీ మెచ్చుకోతగ్గ స్థాయితో పోషించింది. ముఖ్యంగా మంగ పాత్రలో వాణిశ్రీ ప్రేక్షకుల అభిమానాలను ఎక్కువగా చూరగొంటుంది. శోభన్ కృష్ణ చక్కగా నటించారు, దాక్టరుగా శోభన్‌బాబుకు పెద్దగా ప్రాముఖ్యత లేకపోయినా, ఆ పాత్రను లోపంలేకుండా పోషించారు, మిగతా పాత్రలలో సూర్యకాంత, జి. వరలక్ష్మి, రేలంగి, మిక్కిలినేని కనుపిస్తారు.

డి. వి. నరసరాజు మాటలు-కొన్నిచోట్ల బాగున్నాయి, దాశరథి పాటలు వినతగ్గవిగాలేవు. రమేష్‌నాయుడు సంగీతం సుమారుగావుంది. వెంకటరత్నం ఫొటోగ్రఫీ బాగుంది. సెట్టింగులు భారీయెత్తున వున్నాయి. ఈస్ట్మన్ కలర్ కన్నులకింపుగావుంది.

---

## ఒంగోలు

(3 వ పేజీతరువాయి)

పోలీసు డి. ఐ. జీ. ఐ. లకు రిపోర్టులు పంపారట.

21 తేది పోలీసు ఉన్నతాధికారులు ఒంగోలువచ్చి, విచారణ జరిపి, 20 మంది రిజర్వు పోలీసువాళ్ళను, ఒక యస్. ఐ. ని సస్పెండు చేశారు. 15 మందిని ఎడిషనుచేశారు. ఇంకా కొందరు పోలీసు యస్. ఐ. లను ట్రాన్స్ఫర్ చేయడం, మళ్లీ వాటిని రద్దుచేయడం జరిగాయి. ఎందువల్లనో మరి!

---


నెల్లూరుజిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్

సర్వ లారీయజమానులకు విజ్ఞప్తి

# లారీలు బంద్

అర్యా!

మన ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్సు అసోసియేషన్ 28-11-73 తేదిన విజయవాడలో కార్యవర్గ అత్యవసర సమావేశము జరిపి విధిలేని పరిస్థితిలో 30-12-73 తేది అర్థరాత్రినుండి నిరవధిక బంద్ జరుపుటకు నిర్ణయించిరి రాష్ట్ర అసోసియేషన్ పిలుపునందుకొని తప్పనిసరిగా బంద్ జరుపుటకుగాను- మన జిల్లా లారి యజమానులెల్లరు 14-12-73 తేది శుక్రవారం సాయంత్రం 3 గంటలకు పాండురంగ అన్నదానసమాజం స్టోన్‌హవుస్‌పేటలో జరుగు మహాసభకు తప్పనిసరిగా ప్రతి లారీ ఓనరు హాజరై మహాసభను, తదుపరి బంద్‌ను, విజయవంతముచేయుదురని ప్రార్థించుచున్నాము.

మన సమస్యలు

1. డైరక్టరత. 2. రోడ్ల అధ్వాన్నపు పరిస్థితి. 3 కొందరు అధికార్లవల్ల మనకు జరుగు అక్రమ అన్యాయములు, 4. ఇతర విషయములను గూర్చి:

— ఇట్లు మీరాకకై ఎదురుచూచు —

బి. కృష్ణారెడ్డి, ప్రెసిడెంటు.

టి. రాఘయ్య, ప్రధానకార్యదర్శి.

మరియు సభ్యులు



# నిర్మల రెస్టారెంటు

(ఎయిర్ కండిషన్డు)

ఆర్. ఆర్. వీధి (ఎ. సి. విగ్రహము సమీపమున) నెల్లూరు-1.

నూతన రుచులతో పట్టణ ప్రజలకు సరిక్రొత్త మాంసాహారంతో పలురకాల వంటల పంట!

మదరాసులోని ప్రఖ్యాత క్లాస్ హోటల్స్‌ను మరపించి మురపించే మాంసాహారం.

ఒకసారివిచ్చేసి సంతృప్తిపొందండి!

సంతృప్తితో చేయూతనివ్వండి!!

**NIRMALA RESTAURANT**

**Air Conditioned - Non Vegetarian,**

**R. R. STREET - NELLORE-1.**


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thippárajuvari Street, Nellore A. P.